**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 04.10.2017.**

# గుట్టుచప్పుడు కాకుండా రవాణా చేస్తున్న 850 కేజీల గంజాయిని పట్టుకున్న విజయవాడ పోలీసులు

గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న గంజాయి అక్రమ రవాణా కట్టడిపై దృష్టి సారించిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు విజయవాడ పోలీసు అధికారులను మరియు సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగింది.

ఈ క్రమంలో ది.03.10.17న సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో పటమట పోలీస్‌స్టేషన్ పరిది, రామవరప్పాడు సమీపంలో గల శుభం కళ్యాణమండపం వద్ద టాస్క్‌ఫోర్స్ మరియు పటమట పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో గుట్టు చప్పుడు కాకుండా ఆయిల్ ట్యాంకర్‌లో తరలిస్తున్న 850 కేజీల గంజాయిని పట్టుకోవడంతో

ఈ సందర్భంగా విజయవాడ లా & ఆర్డర్-1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపియస్ గారు వివరాలు వెల్లడిస్తూ... గత కొంత కాలంగా విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. ఈ క్రమంలో గంజాయి రవాణాపై అందిన పక్కా సమాచారం ఆధారంగా టాస్క్‌ఫోర్స్ మరియు పటమట పోలీసులు నిఘా ఏర్పాటు చేసి ఆయిల్ ట్యాంకర్‌లో తరలిస్తున్న గంజాయిని పట్టుకోవడం జరిగిందని, పట్టుపడిన గంజాయిని విశాఖపట్నం జిల్లా యలమంచిలి నుండి తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైకి తరలిస్తున్నట్లు వెల్లడైందన్నారు. అలాగే గంజాయి తరలిస్తున్న టి.ప్రభు, నందకుమార్ మరియు రాంబాబు అనే వ్యక్తులను అరెస్ట్ చేయడం చేసి, గంజాయి తరలిస్తున్న ఆయిల్ ట్యాంకర్ (నెం.ఏపి31డబ్ల్యూ 3589) మరియు ఇన్నోవా (నెం. టిఎన్05ఏఆర్ 3139) కారును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబంధించి రవాణా చేసిన వారు అలాగే రిసీవర్‌ల పూర్తి వివరాలు రాబట్టేందుకు దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

కార్యక్రమంలో సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ సత్యానందం, టాస్క్‌ఫోర్స్ ఏసిపి శ్రీ ప్రసాద్ మరియు పటమట ఇన్‌స్పెక్టర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --